సన్మానం

టీటీడీ సభ్యుడిని సన్మానిస్తున్న రవీంద్రచారి తదితరులు

కాచిగూడ, మార్చి 27: విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో గురువారం టీటీడీ సభ్యుడిగా నియమించబడిన విశ్వకర్మ కులానికి చెందిన బి.ఆనంద్ సాయిని అభినందించి, ఘనంగా సన్మానించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే విశ్వకర్మలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆనంద్ సాయిని కోరారు. ఈ కార్యక్రమంలో బాణాల వీర బ్రహ్మాచారి, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, మేడ్చల్ సత్యం ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్‌నాయకులు

గోల్నాక, మార్చి 27: చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు లవంగు ఆంజనేయులు అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముది రాజ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల మల్లేశ్, నరేంద్ర ముది రాజ్, మహేశ్‌గౌడ్, సురేశ్‌ముదిరాజ్, దశరథ్, రాజేశ్, కాశి తదితరులు పాల్గొన్నారు.

తోఫా ఇవ్వకుండా రంజాన్‌ను విస్మరించిన సర్కార్

గోల్నాక, మార్చి 27: తోఫా ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రంజాన్‌ను విస్మరించిందని అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ విభాగం నాయకుడు ఖాలేద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన పటేల్‌నగర్‌లో మాట్లాడుతూ... ముస్లింల పండుగలకు బట్టలను పంపిణీ చేసి, ఇమాములకు పదివేల రూపాయలు అందించి తొలి సీఎం కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎన్నికల సమయంలో మసీదులకు ఉచిత విద్యుత్ అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మజీదులలో పనిచేసే ఇమామ్, మోజంలకు నెలసరి వేతనం అందజేసేవారని అన్నారు. కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే సామూహిక ప్రార్థనలకు అయినా ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరుపయోగంగా.. ఆడిటోరియం

నిరుపయోగంగా ఉన్న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం

- ఒకప్పుడు కళ కళ లాడిన ఆడిటోరియం
- నేడు కళావిహీనంగా మారిన వైనం
- ఆవేదన చెందుతున్న కాళాకారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 27: సంగీత, సాహిత్య కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలల వార్షికోత్సవాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సభలు, కుల సంఘాల సదస్సులతో నిత్యం కళలాడే ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం కొన్ని సంవత్సరాలుగా కలతపిన్నిరు పయోగంగా మారింది. నాంపల్లి పబ్లిక్‌గార్డెన్ ఆవరణలో అహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన స్థలంలో సుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం అధునీకీరణకు నోచుకోక కళా విహీనంగా తయారైంది. ఆడిటోరియానికి విశాలమైన పార్కింగ్ స్థలం ఉండటంతో ఇక్కడ కార్యక్రమాలను కొనసాగించేందుకు నిర్వాహకులు ఆసక్తి చూపేవారు. కొంత కాలం గా తెరుచుకోకుండా ఉన్న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం బూత్ బంగ్లాను తలపిస్తోంది. సాయంత్రం వేళ అటు వెళ్లాలంటేనే గార్డెన్ సందర్శకులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. అంతేగాకుండా పబ్లిక్‌గార్డెన్ సంచరించే కొందరు పోకిరీలు, ఆకతాయిలు ఆడిటోరియం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని తమ కార్యకలాపాలను కొనసగిస్తున్నారు. ఆడిటోరియం చుట్టూ చెత్త చెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డును తలపిస్తోంది. పబ్లిక్ గార్డెన్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని పంచిన ఆడిటోరియం. పబ్లిక్ గార్డెన్‌కు సాయంత్రం వేళ సేద తీరేందుకు అనేకులు నిత్యం వందలాదిగా ఇక్కడికి వచ్చి గార్డెన్ పచ్చిక బయళ్లపై కాలక్షేపం చేసి ఆడిటోరియంలో జరిగే కార్యక్రమాలను వీక్షించి మానసిక ఉల్లాసాన్ని పొందేవారు. ఆడిటోరియంలోకి ఉచిత ప్రవేశం ఉండడంతో ప్రజలు కార్యక్రమాల వీక్షణకు సుదూర ప్రాంతాలనుండి వచ్చేవారు.

నిద్రమత్తులో పాలకులు, అధికారులు..

శాసన సభకు, మండలికి సమీపంలోనే ఉన్న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియాన్ని ఆధునీకీకరించి పూర్వ వైభవం తీసుకురావాలనే సోయి పాలకులకు గానీ విద్యాశాఖకు గానీ లేవు. సుమారు ఐదు వందలకు పైగా సీటింగ్ సామర్థ్యం కలిగిన ఆడిటోరియానికి ఆధునీకీకరణ చేసి అందుబాటులోకి తీసువస్తే సంగీత, సాహిత్య కార్యక్రమాల నిర్వహకులకు ఎంతో మేలు చేయవచ్చు. బాలభవన్ కూడా ఆర్థికంగా బలోపేతం కావచ్చు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆడిటోరియం నిర్వహణలో భాగస్వాములవుతున్న కొంతమంది ఉద్యోగులకు ఉపాధిని కలిపించవచ్చు.

బడ్జెట్ లేదని అంటున్నారు

జవహర్ బాలభవన్ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఆడిటోరియం ఆధునీకరణకు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడంలేదు. ఆడిటోరియంకు వచ్చే అద్దె సొమ్ముతో బాలభవన్ కూడా ఆర్థికంగా బలోపేతమవుతుంది. బడ్జెట్ లేదని కాలం వెల్లదీస్తున్నారు. నగరంలో ఏఆడిటోరియానికి లేని విశాలమైన ప్రాంగణం, పార్కింగ్ స్థలం ఉంది. మరోసారి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తాం.

– ఎస్.విజయలక్ష్మి, బాలభవన్ డైరక్టర్

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రేమ్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మార్చి 27: స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం డివిజన్‌లోని ప్రేమ్ నగర్‌లో ఆయన పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలోని రహదారిలో డ్రైనేజీ మ్యాన్ హోల్లు కుంగి పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ చారి, మమత, భూలక్ష్మి, శోభ, మౌనిక, నశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌నందకుమార్‌కు రంగస్థల యువ పురస్కారం



రంగస్థల యువ పురస్కారాన్ని శ్రీకాంత్ నందకుమార్ భలేరావుకు ప్రదానం చేస్తున్న ఆచార్య నిత్యానందరావు, హనుమంతరావు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 27: నాటక కళా ప్రక్రియ ఒక యజ్ఞం లాంటిదని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. తెలుగు వర్సిటీ రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా జె.ఎల్. నరసింహారావు పేరిట నెలకొల్పిన రంగస్థల యువ పురస్కారాన్ని గురువారం వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో యువ నటుడు, దర్శకుడు శ్రీకాంత్ నందకుమార్ భలేరావుకు ప్రదానం చేశారు. పురస్కారం కింద రూ.10వేల నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో శ్రీకాంత్‌ను సత్కరించారు. తెలుగు నాటకరంగం వికాసానికి యువ కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నరసింహారావు కుటుంబ సభ్యులు ఈ పురస్కారానికి మూలధనంతో నెలకొల్పడం మంచి పరిణామమని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, రంగస్థల కళల శాఖ అధిపతి డాక్టర్ బీ.హెచ్. పద్మప్రియను అభినందించారు.

మంచినీటి పైపులైన్ పనుల పరిశీలన

స్థానిక ప్రజల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోని రహమత్ బాగ్‌బస్తీలో మంచినీటి పైప్ లైన్ పగిలిపోయింది. స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన కార్పొరేటర్ పైపులైన్ పనులను జలమండలి అధికారులతో చేయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రవి యాదవ్, భీమ్రాజ్, సంతోష్, కృష్ణ, సూరి, రామకృష్ణ, ఓం ప్రకాశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

– కాచిగూడ, మార్చి 27

స్టెరిలైజేషన్ ఆటోక్లేమ్ మిషన్‌ను ప్రారంభం

తెలుగు యూనివర్సిటీ, మార్చి 27: నీలోఫర్ దవాఖానలో సీఎస్ఎస్‌డీ విభాగంలో స్టెరిలైజేషన్ ఆటోక్లేమ్ మిషన్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దవాఖానలో పేద, మధ్య తరగతి ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించేందుకు సాంకేతికతతో కూడిన పరికరాలను సమకూర్చి రోగ నిర్ధారణ తదితర వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ నాగజ్యోతి, అసిస్టెంట్ డైరక్టర్ అడ్మిన్ పావని, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శంకర్‌నాయక్, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, ఆర్ఎంఓలు డాక్టర్ ప్రవంతి, సీతారాములు, శ్రీనివాస్, రమ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 సముద్ర, స్టాఫ్ నర్సు కవిత పాల్గొన్నారు.

ఆటోక్లేమ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రవికుమార్

బడుగు, బలహీన వర్గాలకు దక్కని సామాజిక న్యాయం

కుల సంఘాలతో అభివాదం చేస్తున్న అజిత్ పాషా, అరవింద్ కుమార్ గౌడ్, గుజ్జ కృష్ణ, జనార్దన్, రాజు తదితరులు

కాచిగూడ, మార్చి 27: దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సామాజి కన్యాయం దక్కలేదని మాజీ రాజ్యసభ సభ్యుడు అజిత్ పాషా అన్నారు. ఓబీసీ డెమొక్రటిక్ జేఏసీ అధ్యక్షుడు కోలా జనార్దన్, గుజ్జ కృష్ణ, సంయుక్త ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం గురువారం కాచిగూడ అభినందన్ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అ జిత్ పాషా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అర విం ద్ కుమార్‌గౌడ్, హైకోర్టు న్యాయమూ ర్తి టి. రాజు, వెంకటేశం హాజరయ్యారు. అనంతరం అజిత్ పాషా మాట్లాడుతూ..దేశంలోని బీసీలు అసమానతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలన్నీ కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు జనాభా ప్రకారం కల్పించాలని అన్నారు. కేంద్రం కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించి బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంకటేశం, వేముల రామకృష్ణ, నంద గోపాల్, దేవరాజ్, సుధాకర్, యాదగిరి, లతా గౌడ్, స్వప్న, రఘుపతి, కరుణశ్రీ, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫోన్ల దొంగ అరెస్టు ..

వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 27. రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని నాంపల్లి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో సాధారణ తనిఖీలు చేపట్టిన సిబ్బంది ఎ.శ్రీనివాస్, జి. సాయికుమార్, శ్రీనివాస్, షకీల్ పాషా, ఇస్మాయిల్ ఫరీఫ్‌లకు అనుమానస్పదంగా రెండు బ్యాగులతో సంచరిస్తున్న వడిచెర్ల రాజు(37)ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కాగా అతని బ్యాగులలో తనిఖీలు చేయడంతో పాటు జేబులలో ఐదు మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పలువురు ప్రయాణికులు తమ ఫోన్‌లు చోరీకి గురైనట్లు ఇటీవల రైల్వే పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడంతో ఆ ఫోన్‌లు రాజు వద్ద దొరికాయని అన్నారు. కాగా స్వాధీనం చేసుకున్న ఫోన్‌ల విలువ సుమారు రూ. లక్ష 75వేలు ఉంటుందని తెలిపారు. రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని వారు వెల్లడించారు.

వేర్వేరు రైళ్లలో దొంగతనం

కాచిగూడ,మార్చి 27: వేర్వేరు రైళ్లలో దొంగతనం జరిగింది.. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. నాంపల్లి ప్రాంతానికి చెందిన అశోక్ కుమార్ శర్మ(65)బైరంగాబాద్-కాచిగూడ రైల్లో కాచిగూడ కు వస్తుండగా బీదర్ రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు రైల్లోకి ప్రవేశించి అశోక కుమార్ శర్మ సోదరి మమత బ్యాగును దొంగిలించారు. అందులో 10 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 1500 రూపాయలు, సెల్ ఫోను ఎత్తుకొని పారిపోయారు. గురువారం అశోక్ కుమార్ శర్మ కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం బీదర్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

కాచిగూడ స్పెషల్ రైల్లో దొంగతనం..

అకోలా ప్రాంతానికి చెందిన ఫరాక్ తాప్రే(52) అపోలో దవాఖానలో డాక్టర్. కాచిగూడ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మాసాయిపేట రైల్వే స్టేషన్ సమీపంలో తాప్రే బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో ఉన్న రూ. 57 వేలు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆధార్ కార్డులను దొంగలించారు. గురువారం తాప్రే కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నిజాంబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

వృద్ధురాలు మృతి

మెహదీపట్నం, మార్చి 27 : గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. ఎస్సై రాము నాయుడు తెలిపిన ప్రకారం.. గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి చెందిపడి ఉండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వృద్ధురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. వివరాలకు 8712660440 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

నాటకోత్సవాలు ప్రారంభం

అమీర్‌పేట, మార్చి 27: ఆంధ్ర నాటక కళాపరిషత్ 96వ వార్షిక జాతీయ నాటకోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అక్కినేని నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు, అక్కినేని జీవిత సాఫల్య సాధన పురస్కారాన్ని విశిష్ట అతిథి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కమ్మ సంఘం అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షుడు బొల్లినేని కృష్ణయ్య, సాహితీవేత్త పోలేటి పార్వతీశం ద్వారా అందుకున్నారు. ఇంద్రప్రస్థం నాటికను ప్రదర్శించారు.

శ్రీ దొడ్డి కొమురయ్య..ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా అరుణ్ కుమార్

జియాగూడ, మార్చి 27 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఏప్రిల్ 3న రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య జయంతి రాష్ట్ర ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా తుమ్మకుంట అరుణ్ కుమార్‌ను నియమిస్తూ ఉత్వర్వులు జారీచేసింది. దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నందకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ వీఫ్ ఎమ్మెల్యే బీర్ల ఐల య్య, ఎమ్మెల్సీ యోగ్గె మల్లేషంల కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. కురుమలు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ఆ యన వెల్లడించారు. కురుమలు కోరిన వెంటనే జీవో విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులుగా మంగ వేంకటేశ్ కురుమ, డ్రి చంద్రం కురుమ, అమ్మె సత్యనారాయణ కురుమ, కమలాకర్ కురుమ, కొత్త శివకుమార్ కురుమ, రావుల సుధాకర్ కురుమ, కంకాల ఏలేందర్ కురుమ, ఈరపురం శ్యామల కురుమ, గౌరి సతీశ్‌కురుమ ఎన్నికయ్యారు.

నేడు 'హర్ ఆర్ట్ గ్యాలరీ' డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన

చిక్కడపల్లి, మార్చి 27: దాశరథి థియేటర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ హస్త కళా కారిణి పి.కమలా ప్రసాదరావు సృష్టించిన, సహస్రాధిక అద్భుత కళా ఖండాలకు నెలవైన 'హర్ ఆర్ట్ గ్యాలరీ' పై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్ర ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ హాల్‌లో ప్రదర్శించడం జరుగుతుందని గ్యాలరీ చైర్మన్ , సంస్కృతిరత్న డా.కె.ధర్మారావు, దాశరథి థియేటర్ సభ్యుడు, బీడీఎల్ సత్యనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల కృషికి, మహిళా అభ్యుదయానికి స్ఫూర్తి పేరొందిన, ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన ఈ ఆర్ట్ గ్యాలరీ విశేషాలను తెలియజేసే ఈ డాక్యుమెంటరీ చిత్రానికి ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వ పర్యవేక్షణ చేశారని తెలిపారు., చిత్రీకరణ గౌతమ్, ఎంవీఆర్ ఎస్ఎస్ మూర్తి దర్శకత్వం వహించిన చిత్రానికి , స్క్రీన్ ప్లే ఎడిటింగ్, నిర్మాత సంస్కృతిరత్న ధర్మారావు వ్యవహరించారని తెలిపారు.

మల్లేపల్లి లో అభివృద్ధి పనులు చేపట్టండి

మెహదీపట్నం, మార్చి 27 : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు పూర్తి చేయాలని నాంపల్లి నియోజకవర్గ మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం ననాయకుడు జాఫర్ ఖాన్ అన్నారు. గురువారం మల్లేపల్లి వార్డు కార్యాలయంలో సర్కిల్ 12 డీఈ శ్రీనివాస్, ఏఈ మహేష్లతో కలిసి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పనులను తొందరగా పూర్తి చేయాలని కోరారు.

అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు

బొల్లారం, మార్చి 27: కంటోన్మెంట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు, కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఇంజినీర్ కుమార్ ఉమాశంకర్ హెచ్చరించారు. గురువారం బోయిన్‌పల్లి ఆరో వార్డు పరిధిలోని భావనానగర్, ఉమానగర్‌కాలనీలో ఓ భవన యజమాని అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ ఆదేశాల మేరకు బోర్డు ఇంజినీరింగ్ అధికారులు దినేశ్ , సాగర్ జిష్ణు ఆధ్వర్యంలో కూల్చివేసి.. మరో రెండు భవనాలకు నోటీసులు జారీ చేసి సీజ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంఈ, ఎంటెక్ పరీక్షా ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

మెగా జాబ్ మేళా..

ఉస్మానియా యూనివర్సిటీ: తమ కళాశాలకు చదువు కోసం వచ్చిన విద్యార్థులు ఉద్యోగంతో వెళ్లడం ఆనందంగా ఉందని ఐఎస్ఓ కళాశాలల చైర్మన్ వెంకటస్వామి, డైరెక్టర్ వినోద అన్నారు. తార్నాకలోని ఐఎస్ఓ కళాశాలలో వివిధ కంపెనీలతో మెగా జాబ్ మేళాను గురువారం నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 15 కంపెనీల ప్రతినిధులు హాజరై, విద్యార్థులకు ఉద్యోగాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యను అందిస్తూనే విద్య పూర్తయిన వెంటనే వివిధ కంపెనీలతో మాట్లాడి జాబ్ మేళాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా కొంపల్లి, డీన్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ రాజశ్రీ, ప్లేస్మెంట్ ఆఫీసర్ వినాయక ప్రసాద్, అనురాధతోపాటు విద్యార్థులు, ఐఎస్ఓ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

అమీర్‌పేట, మార్చి 27 : ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని ఎస్‌టీఎఫ్ బృందం అరెస్ట్ చేసింది. గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ దాడుల్లో మహమ్మద్ రహీం, మహమ్మద్ ఫక్రుద్దీన్‌లను అరెస్టు చేసి.. వారి నుండి 2.78 గ్రాముల ఎండీఎంఏ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే డ్రగ్స్ అమ్మకాలతో సంబంధం ఉన్నట్టు గుర్తించిన సోదీ అరేబియాకు చెందిన స ఫాన్, బెంగళూరుకు చెందిన ఇబ్రహీం ల పై కూడా కేసులు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

ఇఫ్తార్ విందు

రంజాన్ మాసంలో స్వచ్ఛందంగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం అభినందనీయమని నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం మహిదీపట్నంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని విందు ఆరగించారు.

– మెహదీపట్నం, మార్చి 27

కార్వాన్ నియోజకవర్గం టోలిచౌకి సమీపంలోని అల్ హుమ్రా కాలనీలో నజీబ్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం యువ నాయకులు అబ్దుల్ సలాం కాలేది, హరున్ ఫర్హాన్ పాల్గొన్నారు.

–మెహదీపట్నం, మార్చి 27

రేషన్ కిట్లు పంపిణీ

యాకుత్పుర నియోజకవర్గం దరాబ్ జంగ్ కాలనీ, భానునగర్లలో గురువారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ పర్యవేక్షణలో ఇంచార్జ్ యాసర్ అరాఫత్ రేషన్ కిట్ల ను ప్రజలకు అందించారు.

– చాంద్రాయణగుట్ట, మార్చి 27

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. గురువారం రాత్రి నానల్ నగర్ డివిజన్ ఖాదర్ బాగ్‌కు చెందిన ఎంఐఎం నాయకుడు షబ్బీర్ ఖాన్ తదితరులు ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌ను కలిసి షబ్ ఎ కదర్ సందర్భంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 27

2న బీసీల పోరు గర్జనను జయప్రదం చేయాలి

చిక్కడపల్లి, మార్చి 27: